జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 231 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన

# దినోత్సవం



### ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలనలో పారదర్శకత, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టరేట్‌కు చేరుకున్న ముఖ్య అతిథి నేరెళ్ల శారదకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ముఖ్య అతిథి నేరెళ్ల శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అధికారులు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా వివిధ కళారూపాలను ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు, తెలంగాణ జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. కళాకారుల ప్రదర్శనలను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆసక్తిగా తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నేరెళ్ల శారద మాట్లాడుతూ...! తెలంగాణ ప్రజా - మిగతా2లో

## ఘనంగా ప్రజా పాలన

# దినోత్సవం సంబరాలు



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని - మిగతా2లో

## అన్ని గణేష్ మండపాలను

# జియో ట్యాగింగ్ అనుసంధానం



సీసీ కెమెరాల నిఘాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

గణేష్ నిమజ్జనానికి పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు

పోలీస్ కమీషనర్ సాయిచైతన్య వెల్లడి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ మండపాల పై పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడించారు. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలతో పాటు వాటి పరిసరా ప్రాంతాల్లోను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో పోలీస్ కమీషనరేటు పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని సీపీ తెలిపారు. నిజామాబాద్ కమీషనరేటు పరిధి లో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయడం - మిగతా2లో



# ఎమ్మెల్యేపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ గిరిజన నాయకులు

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -17(ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిలో గిరిజనుల సమస్యలు, కాంగ్రెస్ పాలన, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, అభివృద్ధి పనులపై ఓ బీఆర్ఎస్ గిరిజన నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఘాటుగా సమాధానం ఇచ్చారు. గిరిజనుల సమస్యలు, కాంగ్రెస్ పాలనలో వారికి జరిగిన మేలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఓ నాయకుడు పలు వ్యాఖ్యలు చేశారు. గిరిజనుల గురించి మాట్లాడేటప్పుడు గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల శ్రీను నాయక్ చేసిన వ్యాఖ్యలు గిరిజన ప్రజలను బాధించేలా ఉన్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించిందని, ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న పలువురు గిరిజన నాయకులు గతంలో ఆ పార్టీతో రాజకీయంగా కొనసాగారని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు పది మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గిరిజన నాయకులకు గతంలో కల్పించిన రాజకీయ - మిగతా2లో

## పచ్చల నడుకుడలో

# 16 సీసీ కెమెరాలు ప్రారంభం

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

దుకాణాల యజమానులు తప్పనిసరిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

--లిపోలీస్ కమిషనర్ సాయి చైతన్య



# కామారెడ్డి రోగులకు యశోదలో రోబోటిక్ మోకాలి మార్పిడి

**సి ఓ ఆర్ ఐ రోబోటిక్ సాంకేతికతతో అత్యాధునిక మోకాలి శస్త్రచికిత్సలు**




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు హైదరాబాద్‌లో మరింత చేరువయ్యాయి. మోకాళ్ల నొప్పులు, ఆర్థరైటిస్, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే మోకాలి సమస్యలు, మోకాలి వైకల్యంతో బాధపడుతున్న వారికి ఆధునిక రోబోటిక్ సాంకేతికతతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు అందుబాటులోకి వచ్చినట్లు యశోద హాస్పిటల్స్ వర్గాలు వెల్లడించాయి. హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వివేకానంద ఆధ్వర్యంలో సి ఓ ఆర్ ఐ రోబోటిక్ సాంకేతికతను ఉపయోగించి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోకాలి ఆర్థరైటిస్ కారణంగా నడవడం, మెట్లు ఎక్కడం, ఎక్కువసేపు నిలబడటం వంటి సాధారణ రోజువారీ కార్యకలాపాలు కూడా ఇబ్బందికరంగా మారుతుంటాయి. మందులు, ఫిజియోథెరపీ తదితర చికిత్సలతో ఉపశమనం లభించని కొన్ని సందర్భాల్లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు సూచిస్తారు. ఆధునిక వైద్య సాంకేతికత అభివృద్ధి చెందడంతో రోబోటిక్ సహాయక మోకాలి మార్పిడి విధానాలు కూడా అందుబాటులోకి వచ్చాయి.

**వ్యక్తిగత 3డీ ప్రణాళికతో శస్త్రచికిత్స**

సి ఓ ఆర్ ఐ రోబోటిక్ వ్యవస్థ ద్వారా రోగి మోకాలి నిర్మాణాన్ని పరిగణనలోకి తీసుకుని శస్త్రచికిత్సకు ముందుగానే కంప్యూటర్ ఆధారిత ప్రణాళిక రూపొందించేందుకు వీలవుతుందని డాక్టర్ వివేకానంద తెలిపారు. ప్రతి రోగి మోకాలి నిర్మాణానికి అనుగుణంగా శస్త్రచికిత్సను ప్రణాళిక చేయడం ద్వారా ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో అమర్చేందుకు సర్జన్‌కు సహాయపడుతుందని పేర్కొన్నారు. రోబోటిక్ సహాయక విధానంలో అధిక కచ్చితత్వంతో శస్త్రచికిత్స నిర్వహించేందుకు సాంకేతికత సహకరిస్తుందని, అవసరమైన ప్రాంతంలోనే శస్త్రచికిత్స చేయడానికి వీలవుతుందని తెలిపారు. దీని ద్వారా చుట్టుపక్కల కణజాలానికి నష్టం తగ్గే అవకాశం ఉండటంతో పాటు శస్త్రచికిత్స అనంతరం నొప్పి తగ్గడం, త్వరగా కోలుకోవడం, రోజువారీ కార్యకలాపాలకు తిరిగి చేరుకోవడంలో సహాయపడే అవకాశం ఉంటుందని వివరించారు.

**అధునాతన రోబోటిక్ వ్యవస్థలపై అనుభవం**

డాక్టర్ వివేకానంద జాయింట్ రీప్లేస్‌మెంట్, మోకాలి శస్త్రచికిత్సలో ప్రత్యేక శిక్షణ పొందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి., ఏం ఏ కో ఓ ఆర్ ఓ ఎస్ ఏ ఎన్ ఏ వీ ఐ ఓ వంటి అధునాతన రోబోటిక్ వ్యవస్థలతో కూడా ఆయనకు అనుభవం ఉన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రపంచస్థాయి మోకాలి మార్పిడి వైద్య సేవలను హైదరాబాద్‌లోనే అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని డాక్టర్ వివేకానంద తెలిపారు.

**నిపుణుల సలహాతోనే నిర్ణయం**

దీర్ఘకాలికంగా మోకాలి నొప్పితో బాధపడుతున్న వారు, ఆర్థరైటిస్ లేదా మోకాలి వైకల్యం ఉన్నవారు తమకు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరమా, రోబోటిక్ విధానం అనుకూలమా అనే విషయాలను ఆర్థోపెడిక్ నిపుణుల సలహాతో తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇందుకోసం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో డాక్టర్ వివేకానంద మరియు ఆర్థోపెడిక్ వైద్య బృందాన్ని సంప్రదించవచ్చని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కామారెడ్డి జిల్లాతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి మోకాలి సమస్యలతో బాధపడుతున్న రోగులకు అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య విధానాలపై అవగాహన కల్పించడంలో ఇటువంటి సేవలు ఉపయోగపడతాయని వైద్య రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహణ

**గంప గోవర్ధన్ నివాసం వద్ద జెండా ఆవిష్కరణ**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రూరల్ నాయకులు, కార్యకర్తలు**



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గౌ. గంప గోవర్ధన్ అన్నగారి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి రూరల్ ప్రాంతానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత చరిత్రను, ప్రజల పోరాటాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, ప్రజల మధ్య సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యత కేవలం ఒకరోజు కార్యక్రమానికి పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో గ్రామీణ ప్రాంతాల ప్రజల పాత్ర ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకుంటూ అభివృద్ధి వైపు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, విద్య, క్రీడలు, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమానికి హాజరైన నాయకులు జాతీయ జెండాకు గౌరవం తెలిపి, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి రూరల్ నాయకులు గూడెం బాలరాజ్, పాత హన్మాండ్లు, కొట్టూరి జగదీశ్వర్, కమ్మరి శ్రీను, అడపా శ్యామ్, కమ్మరి లక్ష్మీనారాయణ, గుంటికాడి ప్రవీణ్, జీవన్ రెడ్డి, మనోజ్, రవీందర్ రెడ్డి, కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## శ్రీ శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

**భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**బీర్కూర్ , సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీ శివపుత్ర గణేష్ మండలి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. మండలి సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసి, అందరికీ సౌకర్యవంతంగా అన్నప్రసాదం అందేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు క్రమపద్ధతిలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మండలి నిర్వాహకులు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉత్సవాల సందర్భంగా భక్తుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నదానం చేయడం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని యువత, మండలి సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడంతో అన్నప్రసాద కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. గణేష్ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మండలి సభ్యులు ఆకాంక్షించారు. అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ శివపుత్ర గణేష్ మండలి యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటాల్‌పల్లిలో ఆరోగ్య శిబిరం

**గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు**

**జ్వర బాధితులకు మందుల పంపిణీ**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన సూచనలు అందించారు. ఈ ఆరోగ్య శిబిరంలో భాగంగా గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే జ్వరం, ఇతర సాధారణ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అందుబాటులో ఉన్న మందులను ఉచితంగా అందజేశారు. ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. గ్రామస్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఎప్పటికప్పుడు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ తెలిపారు. ప్రజలు అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బచ్చుగారి గోపాల్, ఏ ఎన్ ఎం విమల, ఇందిరా, ప్రతిభ మేడం, వార్డు సభ్యురాళ్లు లత, గీత, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ సురేఖ, పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వైద్య శిబిరం నిర్వహణకు సహకరించిన సిబ్బందికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలనలో పాల్గొన్న తిమ్మక్‌పల్లి గ్రామ ప్రజలు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించడం వంటి కార్యక్రమాలు ప్రజా పాలనలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమకు సంబంధించిన పలు సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర అంశాలపై చర్చించి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై వివరాలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉప సర్పంచ్ గొర్రె పరమేశ్వర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ గుర్రాల లక్ష్మి తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ సమిష్టిగా ముందుకు సాగాలని ఆమె కోరారు. ప్రజా పాలన ద్వారా గ్రామస్థులకు ప్రభుత్వ పాలన మరింత చేరువవుతుందని, ప్రజల నుంచి వచ్చే సూచనలు, సమస్యలను నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## ఇస్రోజీవాడిలో ఘనంగా బలరామ జయంతి వేడుకలు

**జెండా ఆవిష్కరణ చేసిన భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో బలరామ జయంతి వేడుకలను భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, బలరాముడిని స్మరించుకున్నారు. గ్రామానికి చెందిన రైతులు, భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బలరామ జయంతి ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయ రంగానికి, రైతు సమాజానికి బలరాముడి జీవితం మరియు ఆదర్శాలు ఎంతో ప్రేరణనిస్తాయని వారు పేర్కొన్నారు. రైతులు ఐక్యంగా ఉంటూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైతుల హక్కులు, సంక్షేమం కోసం భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ పంటల సాగులో మెరుగైన ఫలితాలు సాధించాలని రైతులకు సూచించారు. బలరామ జయంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రైతులు, సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని బలరాముడికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, సంఘం సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి చక్రం మధ్యలో కొలువుదీరిన గణనాథుడు

**వినూత్నంగా శ్రీ చక్రధారి గణేష్ మండపం.. ఆకట్టుకుంటున్న భక్తులు**



**బాన్సువాడ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి సందర్భంగా బాన్సువాడ మండల కేంద్రంలోని కుమ్మరిగల్లీలో టీం భగీర ఆధ్వర్యంలో శ్రీ చక్రధారి గణేష్ మండలి సభ్యులు వినూత్న రీతిలో గణనాథుడిని ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. కుమ్మరి కులవృత్తి గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు. కుమ్మరి వృత్తిలో కీలకమైన కుమ్మరి చక్రం మధ్యలో గణనాథుడు కొలువుదీరినట్లు మండపాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. సంప్రదాయ వృత్తిని ఆధ్యాత్మికతతో మేళవిస్తూ రూపొందించిన ఈ మండపం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బాన్సువాడ మండలంలో వినూత్న ఆలోచనతో ఏర్పాటు చేసిన గణేష్ మండపంగా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి మండపాన్ని సందర్శించి గణనాథుడిని దర్శించుకుంటున్నారు. కుమ్మరి వృత్తి ప్రాధాన్యతను, ఆ వృత్తిపై ఆధారపడిన కళాకారుల నైపుణ్యాన్ని చాటిచెప్పేలా మండపాన్ని రూపొందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. సంప్రదాయాన్ని కాపాడుతూ వినూత్నంగా గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసిన శ్రీ చక్రధారి గణేష్ మండలి సభ్యులను భక్తులు, స్థానికులు అభినందిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే



**లింగంపేట్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** అర్హునిగా గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిరుపేద కుటుంబం అయిన మా కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదుకున్నారని లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు అన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోకుల్ సాయిరాం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వాటికి ముగ్గు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా పూరిగుడిసెలో ఉంటున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంజూరు చేయించి నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోకుల్ సాయిరాం తో పాటు గ్రామాల సర్పంచులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ



**బీర్కూర్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ గణేష్ మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గర్గుల్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, విద్య, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు గ్రామపంచాయతీ పాలకవర్గం సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ శోభ, జీపీఓ రవి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించి, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# క్యాసంపల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ అడప శ్యామ్

పాల్గొన్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు,

అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు




**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామపంచాయతీ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై కార్యక్రమంలో పాల్గొన్న వారు వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, జీపీ ఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు, ఆశా వర్కర్లు, ఇతర సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి.. భద్రత.. బాధ్యతతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

కామారెడ్డి పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాదం వడ్డించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర






**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కామారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎస్పీ అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, మున్సిపల్ చైర్మన్ తదితరులతో కలిసి భోజనం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకు ప్రజల ఆత్మీయత, పరస్పర సహకారం, ఐకమత్యం ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని అన్నారు. అధికారులు, పోలీస్ సిబ్బంది పరస్పర సమన్వయంతో, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధన లను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ "భక్తి.. భద్రత.. బాధ్యత" అనే సూత్రాన్ని పాటించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమష్టి సహకారంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన, సురక్షితమైన, ఆనందదాయకమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, కామారెడ్డి పట్టణ ఎస్‌హెచ్ఓ బి. నరహరి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# గూడెంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ యాదగిరి గౌడ్**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ సంగీత, జీపీవోలు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, కారోబార్లు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమానికి హాజరై ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలు అందించడం, గ్రామాభివృద్ధికి సమష్టిగా కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. జెండా ఆవిష్కరణ అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది ప్రజా పాలన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -17(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో గురువారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు అత్యుత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రియదర్శిని మాట్లాడుతూ.. 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ భాషను అధికార భాషగా గుర్తించడం జరిగిందని, అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ దివస్ జరుపుకుంటున్నామని తెలిపారు. హిందీ భాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అల్తమాష్ జహంగీర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, లక్ష్మణ్ సింగ్, విద్యారమణ, హిందీ ఉపాధ్యాయులు బలవంతరావు, శివకుమార్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనిఫాంలో పరిశీలించిన ఏపీ డి



**లింగంపేట్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల కేజీబీవీతో పాటు కాలేజీ విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లను ఏపీ డి అడిషనల్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి పరిశీలించినట్లు ఏపీఎం వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల యూనిఫాంలో స్టిచ్చింగ్, నాణ్యత కొలతల ఫిట్టింగ్, కుట్టు పనితనం యూనిఫాంలో తయారీ విధానం తదితర అంశాలను విజయలక్ష్మి పరిశీలించారు. సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యమైన వస్త్రంతో మరీ చక్కటి ఫినిషింగ్ తో ఉండాలని సంబంధిత వారికి పలు సూచనలు సలహాలు చేశారు. విద్యార్థులను ఈ డ్రెస్సులు ఎలా ఉన్నాయని అడగగా చాలా బాగున్నాయని విద్యార్థులు తెలుపగా ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసంతి, క్లాస్టర్ సిసి గంగరాజ్యం వివో ఏలు అశోక్ మమత సవిత కవిత పాల్గొన్నారు.

# మోదీ జన్మదిన సందర్బంగా బీజేపీ నాయకులు పూజలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ అధ్యక్షతన గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్, మాజీ అధ్యక్షులు సతీష్, లక్ష్మీనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీను, సీనియర్ నాయకులు కాశినాథ్, సత్యం, కార్యదర్శి శివ, కోశాధికారి గజానన్, దళిత మోర్చా నాయకులు పండరి, యువ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట్‌లో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**లింగంపేట్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** లిభారతీయ జనతా పార్టీ లింగంపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మోడీ గారి జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ లింగంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మోడీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ గారు మాట్లాడుతూ జంబి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగిందన్నారు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించడం జరిగింది.

# విద్యార్థుల తల్లిదండ్రుల కోసం సిమెంట్ బెంచీలు వితరణ




**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 17:** బీర్కూర్ మండల కేంద్రంలోని ఎంజేపీ పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు అవసరమని పాఠశాల ప్రిన్సిపాల్ గోపీచంద్ రాథోడ్ లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. దీనిపై స్పందించిన బీర్కూర్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్ వెంటనే బెంచీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదే రోజు నిజామాబాద్‌లోని బృందావన్ హాస్పిటల్ యాజమాన్యాన్ని సంప్రదించగా, వారు కూడా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సుమారు రూ.25 వేల విలువైన ఐదు సిమెంట్ బెంచీలను బోధన్ నుంచి తెప్పించి గురువారం ఎంజేపీ పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గోపీచంద్ రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని బెంచీలు అందించిన బీర్కూర్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్, నిజామాబాద్ బృందావన్ హాస్పిటల్ యాజమాన్యం, బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యా సంస్థలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల సిబ్బంది, సీనియర్ లయన్ మేకల విట్టల్, జోన్ చైర్మన్ సీతలే రమేష్ తదితరులు పాల్గొన్నారు

# క్యాసంపల్లి తండాలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ భూక్య శ్రీనివాస్**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాణి, అంగన్వాడీ టీచర్లు సుకన్య, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఐక్యత, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు

# రైతులు తప్పక డిజిటల్ క్రాప్ సర్వే చేసుకోవాలి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** అన్నారం గ్రామంలో ?క్షేత్ర స్థాయిలో సర్వేయర్ నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏఈఓ శిల్ప పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లకు మరియు రైతులకు పలు కీలక సూచనలు చేయడం జరిగింది.

**సర్వేయర్లకు సూచనలు..!**

సర్వే నంబర్ల వారీగా పంట వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత కచ్చితంగా నమోదు చేయాలి. సర్వేయర్లు నమోదు చేసే ఈ వివరాలనే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ప్రామాణికంగా తీసుకుంటారు. కాబట్టి, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలి.

**రైతులకు సూచనలు...!**

డిజిటల్ క్రాప్ బుకింగ్ ఆన్‌లైన్‌లో నిర్వహించడానికి రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్‌ను ప్రత్యేకంగా నియమించడం జరిగింది. రైతులు తమ గ్రామ సర్వేయర్‌కు అందుబాటులో ఉండి, తమ సర్వే నంబర్ల వారీగా సాగు చేస్తున్న పంట వివరాలను మరియు పంట రకాన్ని సరిగ్గా నమోదు చేసుకోవాలని చూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్వేయర్ రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

# మోషంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**-- డాక్టర్ సురేష్**




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** మోషంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న 11 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా డెంగ్యూ మరియు మలేరియా పరీక్షలు చేయడం జరిగింది. జ్వరంతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన వైద్య సలహాలు మరియు చికిత్స అందించారు. అదేవిధంగా ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మరియు దోమల నివారణ చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించారు.

**క్లినిక్ నిర్వహణ..!**

మోషంపూర్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు క్లినిక్ నిర్వహించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలను వైద్యుల సూచన మేరకు తీసుకోవడం గురించి అవగాహన కల్పించారు. అలాగే సురక్షితమైన సాధారణ ప్రసవం యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ రాజయ్య, ఉపసర్పంచ్ సంతోష్ రెడ్డితో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత

**ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలి**

**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, ప్రజల భద్రతకు భరోసా కల్పించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీసులు పనిచేయాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వైఖరితో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ మెరుగైన పోలీసింగ్ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక పోలీసింగ్ విధానాలను అవలంబిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు. పోలీసు సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు రక్షణగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసినప్పుడే శాంతియుతమైన, సురక్షితమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. సమిష్టి కృషితో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్ఎస్ఐలు, వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను కించపరిచే పుస్తకాన్ని అడ్డుకోవాలి

**అమర ప్రసాద్‌ను అరెస్టు చేయాలి..**

**పుస్తకాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**బీర్కూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం**





**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నట్లు ఆరోపిస్తున్న 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని ఈ నెల 18న ఆవిష్కరించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పుస్తక రచయిత అమర ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయడంతో పాటు, ముద్రించిన పుస్తకాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ డిమాండ్‌తో బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమర ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారు రవి మాదిగ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, సుదీర్ఘ కృషి అనంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను లి'కల్పిత నాయకుడు'లిగా పేర్కొంటూ పుస్తకం ప్రచురించడం ఆయన సేవలను, రాజ్యాంగ ప్రాధాన్యతను అవమానించడమేనని తాము భావిస్తున్నామని రవి మాదిగ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మత, కుల ఘర్షణలకు అవకాశం లేకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిలిపివేయడంతో పాటు, ముద్రించిన పుస్తకాలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, రాజ్యాంగ ప్రాధాన్యతను కించపరిచే విధంగా ఎవరూ వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయకులు అన్నారు. అమర ప్రసాద్ చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదవ్‌రావు, బాన్సువాడ రాచకొండ గంగాధర్, శివరామ్, బీర్కూర్ మండల అధ్యక్షుడు మొక్క రమేష్, జిల్లా సీనియర్ పీడీఎస్‌యూ నాయకులు బాలరాజు, కోరిమరఘు, రాష్ట్ర సీనియర్ నాయకుడు కడేపురం గంగాధర్, బస్వంత్, బాలకృష్ణ, మధు, నిరడీ శ్రీనివాస్, సాయిలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జెండా ఆవిష్కరణలో పాల్గొన్న గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయమ్మలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజల సహకారంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఐక్యత, అభివృద్ధి, ప్రజాసేవకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాఘవపూర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీణీల నరేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవీలత, జీపీఓ రవి పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామంలో జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక ఐక్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై కార్యక్రమంలో పాల్గొన్న వారు వివరించారు. గ్రామాభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# కోటాలపల్లిలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ జెండాను ఆవిష్కరించి జాతీయ సమైక్యత, ఐక్యతా భావం, దేశభక్తి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ సమైక్యత, సామాజిక సామరస్యం, ప్రజల మధ్య సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములై ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్ బచ్చన్నగారి గోపాల్, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయమ్మలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతను చాటుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది సమష్టిగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో ప్రశాంతత, ఐక్యత, సోదరభావం కొనసాగిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పాల్గొన్న వారు

# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 76 వ జన్మదిన సందర్భంగా దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు దేశ సేవలో ఉండాలని పూజ చేయించి ఆశీర్వాద దీపం వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ప్రజా జీవితంలో గుజరాత్ ముఖ్య మంత్రిగా, దేశ ప్రధానిగా 25 సంవత్సరాల కాలం అంకిత భావంతో పని చేస్తూ భారత్ ను విశ్వగురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా హోహర్నిషలు పని చేస్తున్న నరేంద్ర మోదీ 76 వ జన్మదిన సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వాద దీపం వెలిగించడం జరిగింది అని, మరోమారు ప్రధానిగా అయ్యి దేశ సేవలో పునితుడవుతాడని అన్నారు.

# పంట వివరాల నమోదులో తప్పులు ఉండొద్దు

**డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించిన ఏఈఓ ప్రతిమ**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏఈఓ ప్రతిమ గురువారం పరిశీలించారు. గ్రామంలో సర్వేయర్లు చేపడుతున్న పంటల వివరాల నమోదు ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ ప్రతిమ మాట్లాడుతూ.. సర్వే నంబర్ల వారీగా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితంగా నమోదు చేయాలని సర్వేయర్లకు సూచించారు. సర్వేయర్లు నమోదు చేసే పంటల వివరాలను భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, రైతులకు అందించే వివిధ ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉన్నందున సర్వే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన భూమిలో ప్రస్తుతం సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. రైతులు కూడా సర్వే సిబ్బందికి సహకరించి, తమ భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, సాగు చేస్తున్న పంటల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. రైతులు అందుబాటులో ఉండడం ద్వారా పంట వివరాల నమోదు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ తమ పంట వివరాలను సర్వేయర్‌కు తెలియజేసి నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులందరూ కూడా సర్వే సిబ్బందికి సహకరించి, తాము సాగు చేసిన పంటల వివరాలను సక్రమంగా తెలియజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. కాగా, డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా గ్రామంలోని పంటల సాగు విస్తీర్ణం, సర్వే నంబర్ల వారీగా సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేస్తున్నారు. భవిష్యత్తులో రైతులకు సంబంధించిన పలు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఈ వివరాలు ఉపయోగపడే అవకాశం ఉండడంతో సర్వేను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్గుల్ గ్రామ సర్వేయర్ పంగ చిరంజీవి, సురేష్ గౌడ్, రాజశేఖర్ పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

-మొదటిపేజీ తరువాయి

పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని పేర్కొన్నారు. నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని ముఖ్య అతిథి వివరించారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలో ఘనంగా విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం కామారెడ్డి ఐడీఓసీలో విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వై. గిరి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవి తేజ తదితరులు విరాట్ విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు సాంప్రదాయ విలువలు, సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విశ్వకర్మభగవాన్‌ను సృష్టి, నిర్మాణం, శిల్పకళకు ప్రతీకగా భావిస్తూ నిర్వహించే ఈ యజ్ఞ మహోత్సవానికి విశ్వబ్రాహ్మణ సమాజంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి. నర్సయ్య, బీసీ నాయకులు శివరాములు, నాగరాజు, కొత్తపల్లి మల్లయ్య, విశ్వబ్రాహ్మణ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రామారెడ్డి గ్రామ విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సుంకోజి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డిలో ఘనంగా భగవాన్ బలరాం జయంతి వేడుకలు

**పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే.. జై జవాన్ -- జై కిసాన్**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో భగవాన్ బలరాం జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ బలరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిసాన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతుల ఐక్యతను చాటుతూ "పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే", "జై జవాన్ -- జై కిసాన్" అంటూ నినాదాలు చేశారు. బలరాముడు వ్యవసాయానికి, రైతాంగానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చిన మహనీయుడని పలువురు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం రైతులంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి పరస్పర సహకారం అవసరమని తెలిపారు.

**వ్యవసాయ అధికారి, విద్యుత్ లైన్మెన్‌కు సన్మానం**

భగవాన్ బలరాం జయంతి సందర్భంగా గ్రామంలో రైతులకు సేవలందిస్తున్న గ్రామ వ్యవసాయ అధికారిని, విద్యుత్ లైన్మెన్‌ను భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రైతులకు వ్యవసాయ సలహాలు, విద్యుత్ సేవలు అందించడంలో వారు చేస్తున్న కృషిని అభినందించారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు, సభ్యులు, రైతులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని భగవాన్ బలరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం బలోపేతం, సభ్యుల ఐక్యత, సామాజిక అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. విశ్వ బ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వడ్ల వెంకటరమణ, దేవునిపల్లి విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వి. రాములు, సెక్రటరీ బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి రాజు, రాములు, బ్రహ్మం, స్వామి, లింగం, సంతోష్, కాంతం, బాలరాజు, నారాయణ, లింబాద్రి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు, సంఘ సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**లింగంపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17.** జిల్లావ్యాప్తంగా గురువారం విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కామారెడ్డిలోని దేవి విహార విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగంపేట్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించగా మోతే భవానిపేట్ గ్రామాల్లో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్ల భీమయ్య హనుమాన్లు, రామచందర్, వెంకన్న, పండరి, నరహరి, బసవయ్య, రామనంద్, రవికుమార్. లింగంపేట్ బ్రాహ్మణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సిద్ధిరాములు ప్రభాకర్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ దినోత్సవం



**సదాశివనగర్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో గురువారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్కల్ గ్రామంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ ఫోటోకు పూలమాలలు వేసి విశ్వకర్మ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల మహేష్. వడ్ల నరహరి. విష్ణుమూర్తి. రాజు. సాయి. తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం




**గాంధారి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరల్‌తండ గ్రామపంచాయతీ లో గురువారం జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బస్సి రవీందర్, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి శ్వేత, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, ఆర్మీ బస్సి రమేష్, గ్రామ అధ్యక్షుడు బస్సి బంతియా, బిచ్చం కాంట్రాక్టర్, మంజ జవార్‌సింగ్, రాథోడ్ సుభాష్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను అరెస్ట్ చేయాలి

-- మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

-- తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడి నుంచి అంబేడ్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకుని నిరాహార దీక్షలో ఉన్న నాయకులకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంకలాన రమేష్, రాష్ట్ర కార్యదర్శి పెరమండ రాజనర్సింహులు మాట్లాడుతూ..! డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న హమారా ప్రసాద్‌పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌ను అవమానించే వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హమారా ప్రసాద్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# జుక్కల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

జాతీయ జెండా ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ చరిత్రలో కీలకమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా అధికారికంగా నిర్వహిస్తోంది. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా 1948 సెప్టెంబర్ 17న ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన చారిత్రక ఘట్టాన్ని, ప్రజల హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం పోరాడిన రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజలు, అమరవీరుల త్యాగాలను వారు స్మరించుకున్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించిన గూడెం క్రీడాకారుడు

జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్‌లో గూడెం క్రీడాకారుడి సత్తా

పీ-1 కేటగిరీలో ప్రథమ స్థానం.. స్వర్ణ పతకం కైవసం

అరవింద్‌కుమార్‌కు ఘన సన్మానం.. అభినందించిన ఎంపీడీవో

హెప్సీబా రాణి, 14 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గూడెం గ్రామానికి చెందిన క్రీడాకారుడు గుడుగుల అరవింద్‌కుమార్ జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించి కామారెడ్డి మండలానికి గర్వకారణంగా నిలిచారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో నిర్వహించిన వాకో ఫస్ట్ ఫార్మ్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న అరవింద్‌కుమార్ పీ-1 కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో అరవింద్‌కుమార్ తన ప్రతిభను చాటుకోవడం విశేషం. కఠినమైన పోటీల్లో పట్టుదలతో రాణించి జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం పట్ల కామారెడ్డి జిల్లా ప్రజలు, గూడెం గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘన సన్మానం**

జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించి కామారెడ్డి మండలానికి పేరు తీసుకువచ్చిన అరవింద్‌కుమార్‌ను గురువారం కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి ఆధ్వర్యంలో మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కలిసి అరవింద్‌కుమార్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హెప్సీబా రాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారుడు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించేందుకు గ్రామీణ యువత ముందుకు రావాలని, క్రీడలతో పాటు విద్యలోనూ ప్రతిభ చూపాలని సూచించారు. అరవింద్‌కుమార్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి తెలంగాణకు, కామారెడ్డి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**గ్రామీణ క్రీడాకారులకు స్ఫూర్తి**

గూడెం గ్రామానికి చెందిన అరవింద్‌కుమార్ జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం మండలంలోని ఇతర యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. సరైన ప్రోత్సాహం, పట్టుదల, నిరంతర సాధన ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి రావచ్చని తెలిపారు. అరవింద్‌కుమార్ విజయంపై గూడెం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, క్రీడా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కామారెడ్డి ఫోటో స్టూడియో ల్యాబ్ ఆధ్వర్యంలో వినాయక చవితి



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి పట్టణంలోని టౌన్ ఫోటో అండ్ వీడియో ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను ఐకమత్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ఫోటో, వీడియో రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక విగ్రహాన్ని సాయి ప్రభు కలర్ ల్యాబ్ వారు దానం చేయగా, అన్నదాన కార్యక్రమానికి డియర్ రమేష్ సహకారం అందించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత సాయి ప్రభు కలర్ ల్యాబ్, అన్నదాత రమేష్‌లను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో టౌన్ ఫోటో అండ్ వీడియో ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

-మొదటిపేజీ తరువాయి

అవకాశాలపై కూడా మాట్లాడాలని సూచించారు.

**శంకర్ నాయక్ నియామకాన్ని ప్రస్తావించిన నాయకుడు**

గతంలో వైఎస్ హయాంలో సదాశివనగర్ మండలానికి చెందిన తన మిత్రుడు శంకర్ నాయక్‌ను రైతుబంధు అధ్యక్షుడిగా నియమించిన విషయం తనకు గుర్తుందని ఆయన పేర్కొన్నారు. అప్పట్లో కాంగ్రెస్ నుంచి గెలిచి తర్వాత బీఆర్ఎస్‌లోకి వెళ్లిన నాయకులు కూడా ఉన్నారని ప్రస్తావిస్తూ, గతంలో జరిగిన రాజకీయ నియామకాలు, పరిణామాలపై ప్రశ్నలు సంధించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై ప్రశ్నలు సదాశివనగర్ మండలంలోని ఐదు గ్రామపంచాయతీలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. వాటికి సంబంధించి లబ్ధిదారులకు నిధులు అందాయా లేదా చెప్పాలని ప్రశ్నించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజల పరిస్థితి తనకు తెలుసని ఆయన అన్నారు. గిరిజనుల సమస్యలను రాజకీయంగా మళ్లించకుండా వారి వాస్తవ సమస్యలపై మాట్లాడాలని కోరారు.

**గిరిజన నిధులు, ప్యాకేజీలపై వ్యాఖ్యలు**

ఎస్సీ కార్పొరేషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన నిధుల విషయంలో గత ప్రభుత్వాల సమయంలో జరిగిన పరిణామాలను కూడా ఆయన ప్రస్తావించారు. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీల విషయంలో గతంలో ఏం జరిగిందో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.గతంలో రూ.10 లక్షలుగా ఉన్న సహాయాన్ని రూ.20 లక్షలకు పెంచిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

**ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అభివృద్ధి పనుల ప్రస్తావన**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కె. మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాలని ఆయన అన్నారు. సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రస్తావిస్తూ, దీని ద్వారా గిరిజన విద్యార్థులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యేపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరిక**

గాంధారి మండలంలో కాంగ్రెస్ పార్టీ గతంలో గిరిజనులు, ఇతర వర్గాలకు చెందిన నాయకులకు పార్టీ పదవులు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలకు చెందిన నాయకులకు కూడా పార్టీ అధ్యక్ష పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలు, వ్యవస్థలు, గిరిజన హక్కులపై రాజకీయంగా విమర్శలు చేయవచ్చని, అయితే ఎమ్మెల్యేపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు సురేందర్, గణేష్, సర్దార్,రమేష్, రాములు,ప్రకాష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ యూత్ గణేష్ మండలికి సౌండ్ సిస్టం అందజేత

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -17(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ అట్కరి చంద్రయ్య ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగి వినూత్న ప్రచారంతో



ప్రజాభిమానాన్ని చూరగొని విజయం సాధించిన ఆయన, ఎన్నికల హామీ మేరకు 5వ వార్డులోని భారత్ యూత్ గణేష్ మండలికి విలువైన యాంప్లిఫైర్ సౌండ్ బాక్సులను అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యే మదన్ మోహన్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సహకారంతో గెలిచిన కొద్ది రోజుల్లోనే గ్రామానికి సుమారు కోటి రూపాయల విలువైన సి.సి రోడ్లను మంజూరు చేయించి పనులు పూర్తి చేయించానన్నారు. పలు చోట్ల డివైడర్లను ఏర్పాటు చేశారు. గ్రామంలో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నూతన బోర్లు వేయించి మోటార్లు బిగించారు. యువత మద్యానికి బానిసలు కాకుండా మద్యపాన నిషేధానికి కృషి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ముఖ్యమంత్రి సహాయ నిధులను మంజూరు చేయించి అర్హులకు అందజేస్తూ ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కే నేటి రాజకీయ నాయకులకు భిన్నంగా, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న కౌన్సిలర్ చంద్రయ్యను వార్డు ప్రజలు అభినందిస్తున్నారు.ఎన్నికల్లో గెలిచిన ఆనందం కన్నా, వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని కౌన్సిలర్ అట్కరి చంద్రయ్య తెలిపారు. అనంతరం భారత్ యూత్ గణేష్ మండలి సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ జయంతి

-- సమస్త జగత్తును నిర్మించిన దైవశిల్పి
-- శ్రీ విశ్వకర్మ భగవానుని జన్మదినోత్సవం.



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలోని కన్యా సంక్రాంతి న లేదా ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. విశ్వబ్రాహ్మణ జయంతి సృష్టికర్త ఆవిర్భావం చతుర్ముఖ బ్రహ్మ, పరమశివుడు, శ్రీమహావిష్ణువులతో పాటు సృష్టి నిర్మాణంలో కీలక పాత్ర పోషించి విశ్వకర్మ. సమస్త వాస్తు, శిల్ప, యంత్ర కళలకు మూలపురుషుడు. పంచ బ్రహ్మలు విశ్వబ్రాహ్మణ సమాజం విశ్వకర్మ ఐదు ముఖాల నుండి ఉద్భవించిన పంచ బ్రహ్మల సంతతిగా కమ్మరి ఇనుము పని వడ్రంగి కర్ర పని కంచరి రాగి, ఇత్తడి, కంచు పని,శిల్పి కాశీ నియామకులు శిల్పులు రాయి పని,?విశ్వజ్ఞ స్వర్ణకారులు బంగారం, వెండి పని,?దివ్య సత్యయుగంలో స్వర్గలోకం, త్రేతాయుగంలో సువర్ణ లంక, ద్వాపరయుగంలో ద్వారకా నగరం, ఇంద్రప్రస్థం వంటి పుణ్య నగరాలను, అలాగే భగవంతుని దివ్య ఆయుధాలైన శివుని త్రిశూలం, విష్ణువు సుదర్శన చక్రం, ఇంద్రుని వజ్రాయుధాలను నిర్మించినది విశ్వకర్మే, అని పురాణాల్లో చెబుతున్నారు.విశ్వబ్రాహ్మణులు మరియు సమస్త వృత్తి పనివారలు తమ పనిముట్లకు, యంత్రాలకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శిల్పకళ, నైపుణ్యాల విలువను గుర్తించి, సమాజ నిర్మాణంలో శ్రమజీవుల పాత్రను గౌరవించడమే ఈ జయంతి ముఖ్య ఉద్దేశం. కనుక ప్రతి సంవత్సరం ఆనాతిగా పూర్వీకుల ఆచారం ప్రకారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ యొక్క కార్యక్రమం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు సుంకోజి గంగాధర్, వారి పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల పరిషత్ కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో



అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను అధికారులు వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అందేలా అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల ఎంపీడీవో హెప్సీబా రాణి, ఎస్ఎల్ఓ అధికారి శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా కార్యాలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

# కామారెడ్డి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం

**కామారెడ్డి ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** (పీఏసీఎస్) కార్యాలయంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలువురు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -17(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్థానిక వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహణ

గ్రామ పంచాయతీ నివాసం వద్ద జెండా ఆవిష్కరణ.
పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రూరల్ నాయకులు, కార్యకర్తలు



**మద్నూర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మద్నూర్ మండలంలో తడి హిప్పర్గ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తడి హిప్పర్గ ప్రాంతానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత చరిత్రను, ప్రజల పోరాటాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, ప్రజల మధ్య సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ. సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యత కేవలం ఒకరోజు కార్యక్రమానికి పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో గ్రామీణ ప్రాంతాల ప్రజల పాత్ర ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకుంటూ అభివృద్ధి వైపు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, విద్య, క్రీడలు, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమానికి హాజరైన నాయకులు జాతీయ జెండాకు గౌరవం తెలిపి, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ పంచాయతీ కార్యదర్శి. జ్యోతి జాదవ్. బి యెల్ ఓ. భీంరావు వాగమరే. అంగన్వాడీ. టీచర్ జాయిశ్రీ. ఆశవరక సునీత.. సునీత. సుదర్శన్. వామన్. దత్తు. విశ్వజిత. రాజు.ఈశ్వర్. అర్జున్. దొండిబా. తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# డీజేలు బందు - డప్పును ప్రోత్సహిద్దాం

విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
డీజే లకు అనుమతి లేదు : ఎస్సై పుష్పరాజ్




**సదాశివనగర్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల ప్రజల శాంతి, భద్రత మరియు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే లకు అనుమతి లేదని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల భక్తులకు గణనాథుల ఊరేగింపు సందర్భంగా డీజే లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు. కావున డిజె లకు ఎలాంటి అడ్వాన్స్ చెల్లించవద్దు. ఇప్పటికే అడ్వాన్స్ ఇచ్చి ఉంటే, వెంటనే తిరిగి తీసుకోవాలి డీజే నిర్వాహకులు అడ్వాన్స్ తిరిగి ఇవ్వని పక్షంలో సదాశివనగర్ పోలీసులను సంప్రదించండి మీ అడ్వాన్స్ తిరిగి ఇప్పించేందుకు మేము సహకరిస్తాము. ప్రజలు నిబంధనలను ఉల్లంఘించి డీజే నిర్వహించినట్లయితే కేసు నమోదు చేయడంతో పాటు డీజే సామగ్రి వాహనాలను సీజ్ చేస్తాము అన్నారు. సంబంధిత మండపాల నిర్వాహకులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము. మనందరి కోసం తీసుకున్న ఈ నిర్ణయానికి సహకరిద్దాం. మహాశివునికి ఇష్టమైన డప్పులతో మన సంప్రదాయాన్ని గౌరవిస్తూ, భక్తితో మరియు ప్రశాంతంగా వినాయక చవితిని జరుపుకుందాం. దీనికి మండలంలోని అన్ని గ్రామాల గణనాథుల మండపాల నిర్వాహకులు సహకరించాలని తెలియజేశారు.

# బాల గణేష్ మండలి ప్రత్యేక పూజలు

-- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు
-- డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



**నిజాంసాగర్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** నిజాంసాగర్ మండల కేంద్రంలోని బాల గణేష్ మండలి సభ్యుల ఆహ్వానం మేరకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జుక్కల్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరి కీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధులు కలగాలని ప్రార్థించారు. వినాయక చవితి సందర్భంగా బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలను వారు అభినందించారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో, సోదరభావంతో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, బంజపల్లి గ్రామ సర్పంచ్ ఏలే సుగుణమ్మ, నిజాంసాగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బాల గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహంలో విద్యార్థులకు సామగ్రి పంపిణీ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -17 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల బీసీ వసతి గృహంలోని విద్యార్థులకు గురువారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కమిషనర్ జాగ్జీవన్, 6వ వార్డు సభ్యులు గఫ్ఫార్, డీసీసీ ఉపాధ్యక్షులు మంచిర్యాల విద్యాసాగర్, సోసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ పాల్గొని ప్రభుత్వం అందించిన చెద్దర్లు, బెడ్ షీట్లు, రగ్గులు, స్కూల్ బ్యాగులు, షూస్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినీయులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డిలో గణపతి మండపాలను సందర్శించిన ఎస్సై రంజిత్



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ గణపతి మండపాలను ఎస్సై రంజిత్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడిని దర్శించుకున్నారు. గ్రామంలోని అన్ని గణపతి మండపాలను తిరుగుతూ ఉత్సవాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గణపతి మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై రంజిత్ మండపాలను సందర్శించడంతో నిర్వాహకులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్, ఉపసర్పంచ్, జీపీ ఓ చిరంజీవి, వార్డు సభ్యులు రాము, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగేందుకు గ్రామస్థులు, గణేష్ మండపాల నిర్వాహకులు సహకరిస్తున్నారు.

# సత్యశోధక్ పాఠశాలలో తెలంగాణ ప్రజా పాలన మరియు జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు చిరస్మరణీయ ప్రతీక అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తెలంగాణ ప్రజలు సాగించిన మహోన్నత పోరాటం చరిత్రలో స్ఫూర్తిదాయక అధ్యాయమన్నారు. నిరంకుశ పాలనలో అనేక అణచివేతలను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజలు చూపిన ధైర్యం, ఐక్యత, త్యాగం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి హక్కులు, బాధ్యతలు, సమానత్వం, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యతల సమాహారమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు బలపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, యువత చైతన్యంతో, బాధ్యతతో వ్యవహరించినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను నెరవేర్చేందుకు ఐక్యతను బలోపేతం చేయడం, శాంతి సౌభ్రాతృత్వాలను పెంపొందించడం, సమానత్వాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే అమరవీరులకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం ప్రతి ఇంటిలో "ఆశీర్వాద దీపం" వెలిగించి ప్రధాని గారికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమంలో పాల్గొనాలని సిరికొండ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుర్రం సంజీవరెడ్డి, నక్క రాజేశ్వర్, చింతకుంట రామస్వామి,తలకట్ల గంగారెడ్డి, ధర్పల్లి బాబురావు, చౌటుపల్లి ప్రభాకర్, లింబ గౌడ్, బందేల ధర్మపురి, రంజిత్ రెడ్డి, బచ్చు మారుతి, జంగం గంగాధర్, రాకేష్, దాసు, గ్యామా గంగాదాస్, దాసరి లింబాద్రి, సాయ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ను సన్మానించిన రావుట్ల గ్రామస్తులు




**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో రాజకీయ శిక్షణ తరగతులకు విచ్చేసిన ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ను రావుట్లకు చెందిన సర్పంచ్ కోడిగేల రాజు, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ ,విడిసి చైర్మన్ ఇ రమేష్ ,విడిసి సభ్యులు సన్మానించారు. సిరికొండ మండలం లోని గడ్కోల్ లో జరుగుతున్న సిపిఐ (యంల్ ) మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో పాల్గొనడానికి వచ్చిన ఐదుసార్లు గెలిచిన ప్రజల మనిషి, ఆదర్శ, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ను సందర్భంగా గురువారం నాడు ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువాతో సర్పంచ్ కోడిగేలా రాజుకమార్, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ , విడిసి ఛైర్మెన్ ఇ రమేష్, మాజీ సర్పంచ్ తోట రాజన్న, ఆర్ దామోదర్, బి బాబన్న, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర్ ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల అధ్యక్షుడు గడల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు, కార్యకర్తలు కలిసి అమర్ ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అమర్ ప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేజే నర్సయ్య, చెప్పాల గణేష్, దేవిదాస్, అనంతరావు, మొయిజ్, అతిక్, ఇక్బామ్, నీలం రవి, నాగేంద్ర, శర్మ నాయక్, సత్య, గంగయ్య, చౌదరి రతన్, రాజేష్, ఆనంద్, సందీప్,దశరథ్, చరణ్, భాస్కర్ నవీన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా బీజేవైఎం ఇంచార్జిగా అమంద్ విజయ్ కృష్ణ నియామకం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కో-కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణని నిర్మల్ జిల్లా బీజేవైఎం ఇంచార్జిగా నియమించారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు బీజేవైఎం జిల్లా ఇంచార్జిలను గురువారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఇందూరు జిల్లా కేంద్రానికి చెందిన అమంద్ విజయ్ కృష్ణ గతంలో బీజేవైఎంలో వివిధ బాధ్యతలను నిర్వహిస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతను సంఘటితం చేయడంలో కీలకంగా పనిచేశారు. ఈ సందర్భంగా అమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ నన్ను నిర్మల్ జిల్లా బీజేవైఎం ఇంచార్జిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నిర్మల్ జిల్లాలో బీజేవైఎం ను మరింత బలోపేతం చేయడానికి, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలపై, విద్యార్థులు, యువత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అమంద్ విజయ్ కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**డోంగ్లీ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం లింబూర్ గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి,జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కు అందుబాటులో ఉండే పాలనతో పాటు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి,పారిశుధ్యం, తాగునీరు,విద్య, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు.జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించి,గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సంతోష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శశిధర్,ఉపాధ్యాయులు,పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# భూ సమస్యలపై పోరాడుదాం

**సీపీఎం ఏరియా కార్యదర్శి మోతిరాం నాయక్ పిలుపు**



**గాంధారి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో భూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరాం నాయక్ పిలుపునిచ్చారు. గాంధారి మండల కేంద్రంలో గురువారం సీపీఎం శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభ నిర్వహించారు. సారప్ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోతిరాం నాయక్ మాట్లాడారు.భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. దొడ్డి కొమురయ్య, తాను నాయక్, చాకలి ఐలమ్మ తదితరులు ప్రజలను సమీకరించి పోరాటాన్ని ముందుకు నడిపారని పేర్కొన్నారు. ఆ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగం చేశారని అన్నారు. పోరాట ఫలితంగానే పేదలకు పెద్దఎత్తున భూమి పంపిణీ జరిగిందని తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం దళితులు, గిరిజనులు అనేక భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారం కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయక్, గణేష్ నాయక్, గోపాల్ నాయక్, శీను నాయక్, సూర్య నాయక్, సంతోష్, సవాయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘానికి అన్నదానం

**సేవా కార్యక్రమంతో జన్మదిన వేడుకలు నిర్వహించిన నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో 9వ వార్డు సభ్యుడు మాధవి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నవీన్ కుమార్ గారి కుమారుడు అవనిత్ జన్మదినాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జన్మదిన వేడుకలను సామాజిక సేవా కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా సమాజం పట్ల తమకున్న బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘానికి విగ్రహ దాతగా కూడా వ్యవహరిస్తున్న నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామంలోని కుల పెద్దలు, యువత, గ్రామస్తుల సమక్షంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ భోజనం ఏర్పాటు చేసి ఆత్మీయంగా వడ్డించారు. జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. నవీన్ కుమార్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులతో మాత్రమే జరుపుకోవడం కంటే, గ్రామంలోని ప్రజలు, యువజన సంఘ సభ్యులతో కలిసి సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ద్వారా గ్రామంలో ఐక్యత, సేవా భావం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఐక్యత వంటి విలువలను పెంపొందించేందుకు యువత ముందుకు రావాలని పలువురు కుల పెద్దలు పేర్కొన్నారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడం ద్వారా గ్రామాభివృద్ధిలో మరింత చురుకైన పాత్ర పోషించే అవకాశం ఉంటుందని తెలిపారు. అవనిత్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, వార్డు సభ్యుడు మాధవి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు, కుల పెద్దలు, యువకులు, గ్రామస్తులు హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా అవనిత్‌కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను అన్నదాన కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా ఒకవైపు కుటుంబ ఆనందాన్ని పంచుకోవడంతో పాటు మరోవైపు గ్రామ ప్రజలతో ఆత్మీయతను పెంపొందించుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# అన్ని గణేష్ మండపాలను జియో ట్యాగింగ్ అనుసంధానం

-మొదటిపేజీ తరువాయి

జరిగిందని, ఇందులో నిజామాబాద్ డివిజన్ వరిధి లో 2545 విగ్రహాలు,ఆర్మూర్ డివిజన్ వరిధిలో 1959 విగ్రహాలు, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గణేష్ విగ్రహాలకు భద్రత కల్పించడం కోసం వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమయిన పోలీస్ అనుమతుల కై గణేష్ నవరాత్రి నిర్వహాకులు సంబంధిత పోలీస్ స్టేషన్ వెళ్లకుండా ఆన్ లైన్ విధానం ద్వారా ధరఖాస్తు చేసుకున్న గణేష్ నవరాత్రి నిర్వహాకుల కు విగ్రహా ఏర్పాటుకు స్థానిక పోలీసులు అనుమతులను మంజూరు చేయడం జరిగిందన్నారు.పోలీసులు గణేష్ మండపాలకు కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ వరిదిలో ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ వరిధిలో సెక్టార్ ల వారి పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది తమ సెక్టార్ వరిధిలోని గణేష్ నవరాత్రులు నిర్వహించే గణపతి మండపాలను క్షేత్ర స్థాయిలో నందర్శించి వారి వద్దనున్న ట్యాబ్ ల ద్వారా సంబంధిత గణేష్ మండపాల చిత్రాలను తీసుకోవడంతో పాటు మండపాల నిర్వహాకులకు నంబందించి పూర్తి నమాచారాన్ని సేకరించి పోలీస్ వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్ర స్థాయిలో జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. 24 గంటలు బ్లూకోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణ జరుపుతుందన్నారు. పెట్రో కార్ సిబ్బంది ప్రతిరోజు మూడు షిఫ్టుల వారిగా మూడు పర్యాయాలు మండపాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యాయం చేస్తూ భద్రత విషయంలో నిర్వాహకులకు సూచనలు చేస్తూ మండపాల వారిగా జారీ చేసినా పాయింట్ బుక్కు లో సెక్టార్ పోలీసు సిబ్బంది సంతకము చేయడం జరుగుతుంది. నిమజ్జనానికి సి.సి కెమెరాల ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ లో ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్ లో దాదావు 100 సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని,. ఈ కెమెరాలు ఐ.పి టెక్నాలజీ తో రూపోందించడం జరిగిందన్నారు. ఈ సి.సి టివిలు 24 ళ 7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది వర్యవేక్షణలో ఉంటుందన్నారు.

# కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ అమలు చేయాలి

**పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** : 2003 సంవత్సరంలో నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయా లని కోరుతూ 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 ఉద్యోగ, ఉపాధ్యాయు లకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేసిన విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా రేపు నిర్వహించనున్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కమిటీలకు అతీతంగా 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ వినతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సానుకూలంగా స్పందించి నట్లు సమితి నాయకులు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో మాడవేడి వినోద్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సంతోష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి రేండ్ల రాజేష్, సచివాలయ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, నాయకులు విజయ్ కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నవ భారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోదీ

**స్నేహ సొసైటీలో ప్రధాని పుట్టిన రోజు వేడుకలు..**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** : నవభారత నిర్మాత, దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని గంగస్థాన్లో గల స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 13 సంవత్సరాలు సీఎంగా, 12 ఏళ్లు ప్రధానిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. ప్రపంచంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు. అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ " ఆశీర్వాద దీపం" కూడా వెలిగించారన్నారు. ప్రజాసేవ కోసం ఆయన జీవితం అంకితం చేశారని తెలిపారు. సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రధాని మోడీ పుట్టిన రోజుతో పాటు తెలంగాణ విమోచన దినం, విశ్వ కర్మ జయంతి కూడా ఉందని గుర్తుచేశారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజన్నారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహ సొసైటీ లోని విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో గురువారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, ,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్,జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ కార్యదర్శి మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, రాజేశ్వర్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కేకే తాండలో అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు**



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 17** ఇందల్వాయి: మండల కేంద్రంలోని కేకే తాండ గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అటవీ ప్రాంతంలో టేకు చెట్లను అక్రమంగా నరకడం, ప్రభుత్వ భూములను ఆక్రమించడం, అడవి జంతువులను వేటాడడం వంటి కార్యకలాపాలపై అధికారులు పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతాన్ని పరిశీలించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అటవీ సంపదను కాపాడేందుకు నిరంతరం పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించడం, అటవీ సంపదను ధ్వంసం చేయడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం తన విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తుందని అన్నారు. ఎస్సై సుమలత మాట్లాడుతూ పెట్రోలింగ్ సమయంలో అటవీ శాఖకు పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి పనులు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇసుక, మొరం తరలింపు లేదా ఇతర పనులు చేపట్టరాదని, అనుమతి ఉన్న సందర్భంలోనే సంబంధిత పనులు నిర్వహించాలని సూచించారు. అటవీ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అటవీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, జీపీ సిబ్బంది, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం



**నిజామాబాదు ప్రజా జ్యోతి** నిజామాబాద్ నగరంలో ఎన్టీఆర్ చౌరస్తాలో ఆవారా ప్రసాద్ గాని దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించా కార్యక్రమం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది దీనిలో దళిత నాయకులు మాల మహానాడు ముఖ్య సలహాదారులు బంగారు సాయిలు జమాతే ఇస్లామి హింద్ మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్ జహీర్ భాయ్ రాంచందర్ గైక్వాడ్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్,వికాస్,డాక్టర్ సజ్జద్ అలీ మేకల అశోక్ సిద్ధం రాజేందర్ సంతోష్,వ్యాపారి శంకర్ ,బీమా ఆర్మీ అధ్యక్షులు అజయ్, విజయ్ సంజీవ్ ససాని సక్కి సురేష్, వంశీధర్, మురారి సఖి సంజీవ్, మల్లారం రమేష్ మల్లారం వినీత్, సిర్పూర్ రమేష్, గైని అశోక్, కాలూర్ విజయ్,తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

-మొదటిపేజీ తరువాయి



వివరించారు. ఈ వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఆర్కల నర్సారెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఉద్యోగులను ప్రభుత్వం గందరగోళానికి గురిచేస్తుందని



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్యోగులను ప్రభుత్వం గందరగోళానికి గురిచేస్తుందని 51 శాతం పిట్మెంటు ఇవ్వాలి 6 డి ఏ లను ప్రకటించాలి జునూ ను పకడ్బందీగా అమలు చేయాలి--డి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. దాసు ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను వెంటనే ప్రకటించాలని అలాగే ఎన్ ఈ హెచ్ ఎస్ అమలులో ఉపాధ్యాయులను ఉద్యోగులను ప్రభుత్వం గందరగోళానికి గురిచేస్తుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించి పకడ్బందీగా అమలు చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.దాసు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య మాట్లాడుతూ పర్యవేక్షక పోస్టులైన డి ఈ ఓ, డిప్యూటీవోలు ,ఎంఈఓ లు ,డైట్ లెక్చరర్లు సీనియర్ లెక్చరర్ స్ ,ప్రిన్సిపాల్ ఖాళీగా ఉన్నాయని ఈ పర్యవేక్షక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్ పరిష్కరించాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ఉద్యోగ బాధ్యత నెరవేరుస్తున్న కేజీబీవీ పాఠశాలల్లో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ (ఎం టి ఎస్) ఇవ్వాలని ,ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులవలే అన్ని రకాల సెలవులకు అవకాశం ఇవ్వాలని, పని పద్ధతుల్లో స్పష్టమైనటువంటి వర్కు డివిజన్ ఉండాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద వేతనాలు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు అనుమతించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేడు భీమ్గల్ మండలంలోని జాగిర్యల్, కుప్కల్, బెజ్జోరా ,ముచ్కూర్, పిప్రి, బాచన్పల్లి ,కేజీబీవీ తదితర పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.దాసు, జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య కార్యదర్శి షేక్ మదర్ భీంగల్ మండల ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు, వృద్ధులకు పరికరాలు పంపిణీ చేసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** : సెప్టెంబర్ 17న సేవా దినంగా భావిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయక పరికరాలను నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అందజేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రూ.2.10 కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు 1000 మంది దివ్యాంగులు, వయోవృద్ధులకు వివిధ రకాల సహాయక పరికరాలు అందించడం ద్వారా ప్రయోజనం చేకూరనుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 19 రకాల సహాయక పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్ కి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దివ్యాంగులకు సానుభూతి కాదు అవకాశాలు, అందుబాటు, గౌరవం, సాధికారత అవసరమని ఎంపీ స్పష్టం చేశారు. సహాయక పరికరాలు వారి స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి సాధనాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహాయం మరింత చేరువ అవుతోందన్నారు. నిజామాబాద్ నార్త్, ఆర్మూర్, బోధన్, జగిత్యాల కోరుట్ల ప్రాంతాల్లో ఇప్పటికే సుమారు 1000 మంది దివ్యాంగులను గుర్తించామని, మిగిలిన అర్హుల గుర్తింపు ప్రక్రియను కూడా కొనసాగిస్తామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న అర్హులెవరూ ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, స్రవంతి రెడ్డి, ప్రమోద్, కార్పొరేటర్లు నాగొల్ల లక్ష్మీనారాయణ, సుధా, మురళి, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల శాఖ జిల్లా అధికారి సౌందర్య, అలింకో ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** : తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ లైన్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్వీట్ ప్యాకెట్స్, నోట్ బుక్స్ లు , పెన్ లు పంపిణీ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ ,ఎ.ఆర్. ఎ.సి.పి కృష్ణ, ట్రాఫిక్ ఎ.సి.పి మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సి.ఐ లు, ఆర్.ఐ లు , ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ,ఐటి కోర్, సెంట్రల్ కాంప్లె సెల్ , స్పెషల్ బ్రాంచ్, సిసిఆర్బి, సైబర్ క్రైమ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు హాజరై భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ

**రక్తదాన శిబిరానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ కుమార్**



**ఇందల్వాయి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు అశోక్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో రక్తదానం చేసిన యువకులు దాదాపు 100 వరకు యువకులు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ కుమార్ హాజరయ్యారు అనంతరం, బిజెపి జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత 25 సంవత్సరాలుగా ప్రజలకు ప్రధానిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని వారు గుర్తు చేశారు, 76వ జన్మదినం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు జల్లెళ్ల శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు నాయుడు రాజన్న సర్పంచులు కన్నె రాజేందర్ రామకృష్ణ గౌడ్ జగత్ సింగ్ శేఖర్ మండల సీనియర్ నాయకులు శ్రావణ్,మెండే అశోక్ లోకని గోపి,లక్ష్మీనారాయణ,వాసు, సంతోష్,గంగిరెడ్డి రవి, కిసాన్,శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేంపల్లి పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన



**ముప్కాల్ ప్రజాజోతి, సెప్టెంబర్ 17** వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం స్వచ్ఛ తెలంగాణ--స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడం, ఇతర వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన గ్రామాన్ని నిర్మించవచ్చని కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రత పాటించేలా ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు పండ్ల పంపిణీ

**ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ కార్యకర్తల సేవా కార్యక్రమం**



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల,సెప్టెంబర్ 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఏర్గట్లలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ఏలేటి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమంతో పాటు విద్యార్థుల అభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేసి, వారి విద్యాభివృద్ధి, ఆరోగ్యం, భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏలేటి నారాయణరెడ్డి, శ్రీనివాస్, సంజయ్, వంశీ, గంగేశ్వర్, కిరణ్, సంతోష్, ప్రసాద్, ఘనశ్యామ్, మారుతి, రత్నయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయిలో గ్రామ అభివృద్ధి, స్థితి స్థాపకత ప్రణాళికపై అవగాహన సదస్సు



**ఇందల్వాయి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి గ్రామంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సర్పంచ్ లోకాని గంగమణి, గంగారం అధ్యక్షతన గ్రామ అభివృద్ధి మరియు స్థితి స్థాపకత ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపకల్పన చేయడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని మహిళా సమాఖ్య సభ్యులు తమ జీవన స్థితిగతులను నమోదు చేసేందుకు త్వరలో చేపట్టబోయే "ఇంటింటి సర్వే" కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, సర్వే చేస్తున్న సిసి (జజ)లకు సరైన, పూర్తి సమాచారాన్ని అందించాలని సర్పంచ్ లోకాని గంగమణి, గంగారం కోరారు. గ్రామస్థులు అందించే ప్రామాణిక సమాచారం ఆధారంగానే భవిష్యత్తులో మన గ్రామానికి ప్రభుత్వ నిధులు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, సిసి ఉదయ్, మహిళా సంఘాల అధ్యక్షురాలు నాగమణి, జక్కుల లక్ష్మి, వివో ఏలు భాగ్య, శైలజ, వార్డు సభ్యులు స్రవంతి, సౌజన్య, మరియు గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన గడ్కోల్ సర్పంచ్ సంద్ర లత భర్తశంకర్



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలోని గడ్కోల్ సర్పంచ్ సంద్ర లత భర్తకాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంద్ర శంకర్, ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గ్రామంలోని ఉన్న సమస్యలు తీర్చాలని ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుడు కోరడం జరిగింది గ్రామంలోని తాళ్లగుండు వద్ద బస్టాండు నిర్మానించడానికి నిధులు మంజూరు చేయాలని అలాగే పూసల తండా ప్రైమరీ స్కూల్ దగ్గర బోరుబావి తవ్వించడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యేకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెలువ భాస్కర్ రెడ్డికి గ్రామ పంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేగం సాయన్న, సుద్దపల్లి సుభాష్ , పాల్గొన్నారు

# ఏర్గట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్






**లిప్రజాజ్యోతి,ఏర్గట్ల:** ఏర్గట్ల మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఆధ్వర్యంలో, భారత్ కేర్స్ సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలో తొలిసారిగా రోబోటిక్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆచరణాత్మక రోబోటిక్స్ విద్యను పరిచయం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 36 మంది బాలికలు, 40 మంది బాలురు ఉన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక అంశాలు, ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, మోటార్లు, విద్యుత్ వలయాల నిర్మాణం, రోబోటిక్ పరికరాల వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. విద్యార్థులు స్వయంగా విద్యుత్ వలయాలను రూపొందించడం, రోబోటిక్ నమూనాలను తయారు చేయడం, వివిధ ఆచరణాత్మక కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, జట్టు భావన, సాంకేతిక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడంలో కీలకంగా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలిపారు.

కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు పాల్గొన్న ధ్రువపత్రాలను అందజేశారు. పాఠశాలలో రోబోటిక్స్ కార్యకలాపాలు నిరంతరం కొనసాగేందుకు రోబోటిక్స్ సాధన పరికరాలను పాఠశాలకు అందజేశారు. అలాగే రోబోటిక్స్ క్లబ్ సభ్యులందరికీ రోబోటిక్స్, కృత్రిమ మేధస్సుకు సంబంధించిన ప్రాథమిక పుస్తికలను అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, సమిత, రాజేందర్, విజయ్ కుమార్, గంగాధర్, ప్రవీణ్, జ్యోతి, ట్వింకిల్, గంగ మోహన్, శ్యామల, కృష్ణవేణి, రిషిక పాల్గొన్నారు.

# ఇందల్వాయి తాండలో ఘనంగా ప్రజాపాలన కార్యక్రమం

**జెండా ఆవిష్కరణ.. విద్యార్థులకు యూనిఫాంలు, చెత్తబుట్టల పంపిణీ**



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 17** మండల కేంద్రంలోని ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. మండల అధ్యక్షుడు సుదర్శన్ నాయక్ చేతుల మీదుగా ప్రజాపాలన లో భాగంగా జాతీయజెండాను ఎగరవేశారు అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తబుట్టలను అందజేశారు. చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుదర్శన్ నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. గ్రామంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిని వీడీసీ (విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అవసరాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు అధికారులకు, గ్రామ కమిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలచందర్. ఫస్ట్ వార్డ్ మెంబర్ కిషన్. అనిత భాస్కర్. లలిత రమేష్. కళ నాయకి కారబరి గన్యా నాయక్. సౌమ్య నాయక్. వివో సునీత. పంచాయతీ సెక్రెటరీ జాస్మిన్ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీకే తండాలో ఘనంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్

**జాతీయ జెండా ఆవిష్కరణ.. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు**



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 17** ఇందల్వాయి: మండలజ కేంద్రంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష మైపాల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ శిరీష మైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చిందన్నారు. పేదల ఎన్నో ఏళ్ల కలలు నెరవేరుతున్న రోజు ఇదేనని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలను ఆదుకోవడంలో ముందంజలో ఉందని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష మైపాల్, వార్డు సభ్యులు, వీడీసీ చైర్మన్ లవ్ రెడ్డి, తండా నాయక్ గంగారం నాయక్, దరి సింగ్ నాయక్. రవి నాయక్ యువత, తండా పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 27న ఐటిఐ వాకింగ్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ఈనెల 27న ఐటిఐ వాకింగ్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఐటిఐ వాకింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గొండల పృథ్వీరాజ్ పేర్కొన్నారు. నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ లో గల ఐటిఐ మైదానంలో వాకింగ్ అసోసియేషన్ సభ్యులచే గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఐటిఐ వాకింగ్ అసోసియేషన్ పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా గుండాల పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా మోహన్ గైక్వాడ్, కోశాధికారిగా సీతారాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేందర్, ప్రచార కార్యదర్శిగా బొడ్డు గంగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మాదాని చంద్రకాంత్, పల్ల పండరి, తాళ్ల లింగం, ప్రవీణ్, కాలూరు నరసయ్య, బంగారు రాజశేఖర్, ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శులుగా మామిడి రాములు, పసుల లక్ష్మణ్, వినిశెట్టి శశి కుమార్ రామడుగు శ్రీనివాస్, సోమ భాస్కర్, ఓం రాజ్, ముఖ్య సలహాదారులుగా చెరుకు లక్ష్మణ్, వరప్రసాద్, బుస్సాపూర్ శంకర్, బాబా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అల్లాడి రవి, లక్ష్మీనారాయణ, చేర్యాల రాజు, అయిత ప్రవీణ్, దత్తు, బాలరాజ్, బున్ని మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 27న నగరంలోని ఆర్యన్ ఫంక్షన్ హాల్ లో జరిగే సర్వసభ్య సమావేశంలో నూతనంగా ఏర్పడిన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఐటిఐ గ్రౌండ్ అభివృద్ధి, స్వచ్ఛంద కార్యక్రమాలతో పాటు పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో ఈ కమిటీ చురుకుగా పనిచేస్తుందని సభ్యులు తెలిపారు.

# స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాజ్యోతి, ఏర్గట్ల స్వచ్ఛత హి సేవ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు గుమ్మిర్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత, నాలుగు రకాల చెత్తను వేర్వేరుగా విభజించి నిర్వహించే విధానం, జల సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన జమున సంజీవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, కారోబర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పచ్చల నడుకుడలో 16 సీసీ కెమెరాలు ప్రారంభం



ప్రజా జ్యోతి, వేల్పూర్ ప్రతినిధి: వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పచ్చల నడుకుడ గ్రామంలోని 'మన ఊరు -- మన భద్రత -- మన బాధ్యత'లికార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంతో పాటు నేరాల నియంత్రణ, దర్యాప్తు, ట్రాఫిక్ నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాల యజమానులు తప్పనిసరిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చల నడుకుడ గ్రామంలో 16 సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన అన్వేష్ రెడ్డి, గ్రామ పంచాయతీని పోలీస్ కమిషనర్ అభినందించారు. గ్రామంలో డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రెడ్డీస్ యూత్ గణేష్ మండలి వద్ద యువత సన్మార్గంలో నడవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, వేల్పూర్ ఎస్ఐ సంజీవ్, సర్పంచ్ కొల్లె నరసయ్య, ఉపసర్పంచ్ రఘుపతి, మాజీ సొసైటీ చైర్మన్ లింభారెడ్డి, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.చ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన జమున సంజీవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, కారోబర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెంజల్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.



రెంజల్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ): నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు చిరస్మరణీయ ప్రతీక అని రెంజల్ మండల తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తెలంగాణ ప్రజలు సాగించిన మహోన్నత పోరాటం చరిత్రలో స్ఫూర్తిదాయక అధ్యాయమన్నారు. నిరంకుశ పాలనలో అనేక అణచివేతలను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజలు చూపిన ధైర్యం, ఐక్యత, త్యాగం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి హక్కులు, బాధ్యతలు, సమానత్వం, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యతల సమాహారమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు బలపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, యువత చైతన్యంతో, బాధ్యతతో వ్యవహరించినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను నెరవేర్చేందుకు ఐక్యతను బలోపేతం చేయడం, శాంతి సౌభ్రాతృత్వాలను పెంపొందించడం, సమానత్వాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే అమరవీరులకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి



భీమ్‌గల్, సెప్టెంబర్ 17: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర్ ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల అధ్యక్షుడు గడల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి అమర్ ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అమర్ ప్రసాద్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేజే నర్సయ్య, చెప్పాల గణేష్, దేవిదాస్, అనంతరావు, మొయిజ్, అతిక్, ఇక్బాల్, నీలం రవి, నాగేంద్ర, శర్మ నాయక్, సత్య, గంగయ్య, చౌదరి రతన్, రాజేష్, ఆనంద్, సందీప్, దశరథ్, చరణ్, భాస్కర్ దాస్, రాజేందర్, నవీన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బషీరాబాద్‌లో సీపీ పి.సాయి చైతన్య పర్యటన

మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ
డీజేల వినియోగంపై నియంత్రణ అవసరం
నిమజ్జన సమయంలో చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ
డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు సూచన





ప్రజాజ్యోతి,కమ్మర్‌పల్లి, సెప్టెంబర్ 17: కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బషీరాబాద్ గ్రామాన్ని గురువారం రాత్రి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ సందర్శించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువతను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు దూరంగా ఉండి మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. పీవోపీ విగ్రహాల నిమజ్జనం వల్ల రసాయనాలు, రంగులు చెరువులు, జలాశయాల్లో కలిసి అవకాశం ఉందని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రోత్సహించాలని కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేల వినియోగాన్ని నియంత్రించి శబ్ద కాలుష్యాన్ని అరికట్టాలని సూచించారు. నిమజ్జనం సమయంలో చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు నైతిక విలువలతో కూడిన విద్య, మంచి మార్గదర్శకత్వం అందించాలని కోరారు. యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకుండా రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సీపీ తెలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ జే.వెంకటేశ్వర రెడ్డి, భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ, కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్.సతీష్, బషీరాబాద్ సర్పంచ్ జమున, గ్రామ వీడీసీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రధాని మోదీ జీవితం

. . . ఆశీర్వాద దీపం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) : ప్రజల కోసమే ప్రధాని నరేంద్ర మోదీ తన జీవితాన్ని అంకితం చేశారని, నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం నగరంలోని రైల్వే స్టేషన్ ముందు ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 13 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా, 12 సంవత్సరాలు దేశ ప్రధానిగా సేవలందిస్తూ దేశ కీర్తిన్యాన్ని చాటుతున్నారన్నారు. ప్రపంచంలో భారత్ ను విశ్వ గురువుగా నిలబెడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనలో అంతకు రెట్టింపు జరిగిందన్నారు. అన్ని వర్గాలకు అన్ని రంగాలకు సమన్యాయం చేస్తూ దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆశీర్వాద దీపం వెలిగించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, శ్రావణ్ కుమార్, బంటు ప్రీతి, జ్యోతి, ఎర్రం సుధీర్, మల్యాల మహేందర్, బట్టు రాఘవేందర్, పంచరెడ్డి అనిత, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, నాయకులు మల్లేష్ యాదవ్, బంటు ప్రవీణ్, ఇప్పకాయల కిషోర్, మురళి, మండల అధ్యక్షులు గడ్డం రాజు, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

---బీజేపీ నాయకుడు నారాయణరెడ్డి



ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్గట్ల మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనం అయిందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం నిజాం పాలకుడు తెలంగాణను భారతదేశంలో విలీనం చేయకుండా స్వతంత్రంగా కొనసాగించేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఆ సమయంలో తెలంగాణ ప్రజలపై నిజాం పాలనలో తీవ్ర అణచివేత, హింస చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రజలపై పన్నులు విధించడంతో పాటు అనేక రకాలుగా వేధింపులకు పాల్పడ్డారని అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దాశరథి కృష్ణమాచార్య, షోయబుల్లా ఖాన్, రావి నారాయణరెడ్డి, దొడ్డి కొమురయ్య తదితరులు పోరాటం చేశారని తెలిపారు. అనంతరం అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సైనిక చర్య చేపట్టడంతో నిజాం పాలకుడు లొంగిపోయి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందన్నారు.
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదని నారాయణ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. రజాకార్ల కాలంలో జరిగిన ఘటనలను ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఘనశ్యాం, విఠల్, వంశీ, కిరణ్, సంజయ్, శ్రీనివాస్, రత్నయ్య, మహేష్, మారుతి, ప్రసాద్, కూరాకుల శ్రీనివాస్, సంతోష్, నరేష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ప్రజాజ్యోతిఏర్గట్ల, సెప్టెంబర్ 17: ఏర్గట్ల మండల కేంద్రంలోని బట్టాపూర్ రోడ్డులో భీమన్న గుడి వద్ద నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నూతన దేవాలయం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను ఏర్గట్ల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విశ్వబ్రాహ్మణుల ఐక్యత, ఆధ్యాత్మికత, సంప్రదాయాల పరిరక్షణకు సంఘం కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాజారపు నర్సయ్య, కోశాధికారి రాజారపు నరేష్, కార్యదర్శి పరికిపండ్ల నరేష్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తొర్తిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 17: ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్గట్ల మండలం తొర్తి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొడ బుమేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాహుల్, గ్రామ పాలనా అధికారి భూమన్న, ఉపసర్పంచ్ సుమన్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 17: మండలంలోని తడ్‌పాకల్ గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పెన్షన్‌కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తుదారుల ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించి, అర్హతలను అధికారులు ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారుల వివరాలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేసి తదుపరి ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.

# జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన గాండ్ల తెలికుల సంఘం బోధన్...



**బోధన్ సెప్టెంబర్ 17:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గాండ్ల తెలికుల సంఘం ఆధ్వర్యంలో బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రోగులకు పండ్లను పంపిణీ చేయడంతో పాటు రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉండే పేద రోగులకు సాయం అందించాలనే ఉద్దేశంతోనే ఈ పండ్ల పంపిణీ, రక్తదానం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల సంఘం గౌరవాధ్యక్షులు నాగేశ్వరరావు, అధ్యక్షులు గాండ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఐటీ సెల్ సందీప్, కోశాధికారి పి.సురేష్, ఉపాధ్యక్షులు బి.శైలు, కార్యవర్గ సభ్యులు తేలి సురేష్, సాయిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న సర్పంచ్ సుజాత శ్రీనివాస్

**గన్నారం గ్రామపంచాయతీలో ప్రజా పాలనలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ**



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 17** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఏ సమస్య తలెత్తినా సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ముందుండి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని గ్రామ వార్డు మెంబర్లు, వీఆర్సీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సుజాత శ్రీనివాస్ తీసుకుంటున్న చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సేవలు గ్రామస్థులకు మరింత చేరువవుతున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన చొరవను కొనసాగించాలని వారు కోరారు.

# ప్రతి ఓటరు హక్కును కాపాడుతాం: 1.వ.వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీరామ్మూర్తి



ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 17: ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడటమే తమ ప్రాధాన్యత అని కౌన్సిలర్ లక్ష్మీరామ్మూర్తి పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి గ్రామా పంచాయతీ భవనంలో 'సర్' నోటీసుల పంపిణీ, విచారణ కొనసాగుతోంది. కౌన్సిలర్ లక్ష్మీరామ్మూర్తి, నాయకుడు సురేందర్‌గౌడ్ క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డులో అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు భద్రంగా ఉండేలా నోటీసుల విచారణ ప్రక్రియను దగ్గరుండి పూర్తి చేయిస్తున్నట్లు చెప్పారు. ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా ఉండటానికి ప్రజలు పూర్తి ఆధారాలతో అధికారులకు సహకరించి తమ ఓటును కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బోధన్ ఆర్డిఓ కార్యాలయంలోఘనంగా ప్రజా పాలన దినోత్సవం...



**ప్రజా జ్యోతి. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 17:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలో గురువారం జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. బోధన్ ఆర్‌డీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్‌డీవో యం.విజయకుమారి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే బోధన్ మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాలకవర్గం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్, ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

**దళిత సంఘాల నాయకులు...**



**ప్రజా జ్యోతి పెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 17..** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బోధన్ డివిజన్ దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి ఆందోళన చేపట్టారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రేకం దాస్, ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ బాలరాజు, హరిజన సంఘం అధ్యక్షులు పెర్కా స్వామి, పల్నాటి యాదగిరి, బాలకృష్ణ, రాజు, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, భాస్కర్, అశోక్, శ్రీకాంత్, మారుతీ, రాములు, సూర్య కాంత్, వసంత్ కంబ్లె, రవీందర్ బాబు, దిలీప్, రమేష్, సంజీవ్, గంగాధర్, సాయిలు, మీర్జాపురం చిన్న సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో శివాజినగర్ లో యువకుడి దారుణహత్య



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ నగరంలో నడిరోడ్డుపై యువకుడిని హత్య చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. శివాజినగర్ లో ఉన్న గిరిరాజ్ అపార్ట్ మెంట్ వద్ద ఉడికిన మక్క కంకులు విక్రయిస్తున్న వ్యక్తిని కారులో వచ్చిన ఓ వ్యక్తి నరికే కత్తితో దాడి చేసి హతమార్చారు. దారుణహత్యకు గురైన వ్యక్తిని చిత్తరి హరిబాబుగా గుర్తించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ కు చెందిన గంధం వైష్ణవి హరిబాబు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వైషూ అమ్మ పేరుతో వైష్ణవి యూట్యూబర్ గా సుపరిచితురాలు. హరిబాబు గత ఆరు నెలల క్రితం భార్య వైష్ణవిని హత్య చేసినట్లు తెలిసింది. 17 మార్చి 2026న హరిబాబు తన భార్య అయిన యూట్యూబర్ వైష్ణవిని కత్తితో పొడిచి చంపాడు. వైష్ణవి గర్భిణీగా ఉండగా భర్త హత్య చేయడం సంచలనం రేపింది. కుటుంబ తగాదాలు, వరకట్న వేధింపులే కారణమని పోలీసులు తేల్చారు. ఈ కేసులో హరిబాబు ఇటీవలనే బెయిల్ పై విడుదలై నిజామాబాద్ లో తలదాచుకుంటున్నట్లు తెలిసింది. వైష్ణవి హత్య జరిగిన నాడే కుటుంబ సభ్యులు హరిబాబుపై బెదిరించారని వాదనలున్నాయి. బెయిల్ పై విడుదలైన హరిబాబు ఎవరికి తెలియకుండా నిజామాబాద్ లో ఉంటున్నాడని గుర్తించి పక్కా రెక్కీ నిర్వహించి హతమార్చారని పోలీసులు పేర్కొంటున్నారు. హత్యకు పాల్పడింది ఎవరనేది గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. కారులో వచ్చిన నలుగురు వ్యక్తుల మొఖాలు కనిపించకుండా మాస్క్ ధరించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానికంగా సీసీటీవీ ఫుటేజిల పరిశీలన కొనసాగుతుంది.తల్లిచెంతనే ఉండగానే దుండగులు హరిబాబును దారుణంగా హత్య చేయడం జరిగినట్లు సమాచారం.

# అనుమతులు లేని కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**ఉట్‌పల్లిలో సుమారు ఏడు కల్లు దుకాణాలు సీజ్..**



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 17.** బోధన్ మండలం ఉట్‌పల్లి గ్రామ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు దియావత్ సంతోష్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలతో బోధన్ మండలం ఉట్‌పల్లి గ్రామంలో ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన సుమారు ఏడు కల్లు దుకాణాలపై అధికారులు దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలను గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కల్లు విక్రయాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అనుమతి లేకుండా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్న నిర్వాహకులతో పాటు, వారికి కల్లు సరఫరా చేస్తున్న కల్లు గీత కార్మికుల లైసెన్స్‌దారులపై కూడా నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు. అక్రమంగా కల్లు విక్రయాలు, సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బాల్కొండలో ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవం

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**



**ప్రజాజ్యోతి,బాల్కొండ, సెప్టెంబర్ 17:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సట్ల ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, పట్టణ శాఖ అధ్యక్షుడు కుందారం శ్రీనివాస్‌తో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సమానత్వం, పారదర్శకతతో కూడిన ప్రజా పాలన కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కొరత నేపథ్యంలో గణపతి వద్ద లడ్డూతో పాటు యూరియా పంపిణీకి మహేష్ సిద్ధం

**ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో వినాయక నవరాత్రి**



**వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు**

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 17** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మహేష్ తన సొంత ఖర్చులతో వినాయకుడి విగ్రహంతో పాటు భక్తులకు లడ్డూ100 రూపాయలకే. ప్రసాదాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో యూరియా కొరత నెలకొన్న నేపథ్యంలో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వినాయక చవితి సందర్భంగా ప్రజలకు అవసరమైన యూరియాను కూడా అందించేందుకు మహేష్ ముందుకు వచ్చినట్లు తెలిపారు. భక్తులకు లడ్డూ ప్రసాదంతో పాటు యూరియా అందించడం ద్వారా రైతులకు కొంతమేర సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గన్నారం గ్రామానికి చెందిన యువత కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని మహేష్ తెలిపారు. యువత సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వినాయక చవితి వేడుకలతో పాటు రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని యూరియా అందించేందుకు ముందుకు రావడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన సాటాపూర్ ఆణిముత్యాలు.

**వీడిసి ఆధ్వర్యంలో ఘన సత్కారం.**



**రెంజల్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన మనోహిత,సంకీర్తన, అనే ఇద్దరు విద్యార్థులు ఇటీవల విడుదలైన నీట్ పరీక్షల్లో ఉత్తర్ణితులై ప్రభుత్వ మెడికల్ సీట్లు సాధించారు.ఈ సందర్భంగా వారికి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు కంఠం గంగారం మాట్లాడుతూ మా గ్రామంలో గల పేద కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబిబిఎస్ సీటు సాధించడం అనేది మా గ్రామానికి ఎంతో గర్వకారణం ఆయన పేర్కొన్నారు. గ్రామంలో గల యువత విరిద్దరినీ ఆదర్శంగా తీసుకొని పై చదువులు చదువుతూ ఏదో ఒక ప్రభుత్వ రంగ ఉద్యోగంలో మా గ్రామ యువత స్థిర పడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ కష్టపడి చదివితే సాధించలేనిది ఏది లేదు అని వారు పేర్కొని నాకు సన్మానం చేసినటువంటి గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్, ఉపసర్పంచ్ ఏకార్ పాషా,మాజీ సర్పంచ్ జావిదొద్దిన్, గ్రామ కమిటీ సభ్యులు,వార్డు మెంబెర్స్ దెబ్బడ రాజు, గంగాధర్, అశోక్, ఉపాధ్యాయులు గోవర్ధన్,బాలకృష్ణ,ఆదినారాయణ,విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు సాయిలు, మధు, శంకర్,అనిల్,అర్జున్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.